క్లుప్తంగా

అభయాంజనేయ స్వామి ఆలయంలో పూజలు

ఊర్కొండ: జిల్లాలో ప్రసిద్ధి గాంచిన ఊర్కొండపేట అభయాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆయా గ్రామాల నుంచి భక్తులు దేవాలయ ప్రాంగణంలో వ్రతాలు నిర్వహించారు. భక్తుల రాకతో ఆలయంలో హనుమాన్ నామస్మరణతో మార్మోగాయి. ఆలయ అర్చకులు దత్తాత్రేయ శర్మ, ప్రవీణ్ శర్మ, శ్రీనివాస్ శర్మ, మహేష్ శర్మ, సిబ్బంది వరలక్ష్మి, ఆలయ పాలకమండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

గుండాలలో ముగిసిన ఉత్సవాలు

వెల్దండ: మండల పరిధిలోని అంబా రామలింగేశ్వరస్వామి దేవాలయంలో శనివారం బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకం, విశేష అలంకరణ, సహస్రనామార్చన తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అదే విధంగా భక్తులు సమర్పించిన వడిబియ్యం సమర్పణ, మహానివేదన, మహామంగళహారతి ఇచ్చే భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు బాలస్వామి శర్మ, కృష్ణయ్యశర్మ, సురేష్‌శర్మ, నరహరిశర్మ, వీరేశంశర్మ, సంతోష్‌శర్మ తదితరులు ఉన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని బ్రహ్మగారి దేవాలయంలో శనివారం విశ్వబ్రాహ్మణ ఉద్యోగ సేవా సమితి విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ మేరకు అధ్యక్షుడిగా యాదగిరాచారి, గౌరవ అధ్యక్షుడిగా గంగాచారి, ఉపాధ్యక్షుడిగా నరసింహాచారి, అంజయ్యాచారి, ప్రధాన కార్యదర్శిగా జగన్‌మోహనాచారి, కోశాధికారిగా అంజనయ్యాచారితోపాటు పలువురిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రధాన కార్యదర్శి జగన్‌మోహనాచారి తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

కల్వకుర్తిరూరల్: మండలంలోని రఘుపతిపేటకి చెందిన ఈశ్వరయ్య మూడు రోజుల క్రితం మృతి చెందాడు. శనివారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ సమకూర్చిన రూ.3 వేలను శనివారం మృతుడి కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో రాజు, శ్రీను, జగన్, బాలస్వామి, ఆకుతోట రవి, ఈశ్వరయ్య, నాగరాజు పాల్గొన్నారు.

లింగాల: మండల పరిధిలోని అప్పాయపల్లికి చెందిన బిర్దు శంకర్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రాథోడ్ శనివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం మృతుడి కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సహాయంతో పాటు 25 కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ విధానాలను నిరసిస్తూ బస్సుయాత్ర


కొల్లాపూర్: బీజేపీ మతోన్మాద విధానాలను నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో బస్సుయాత్రలు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వతాలు వెల్లడించారు. శనివారం పట్టణంలో భాస్కర్‌నాయక్ అధ్యక్షతన సీపీఎం మండల స్థాయి విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పర్వతాలు మాట్లాడుతూ ఈనెల 28న జిల్లా కేంద్రంలో బస్సుయాత్ర ముగింపు సభ నిర్వహిస్తున్నట్లు వివరించారు. సభకు సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి హాజరవుతారన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఈనెల 15 నుంచి 30 వరకు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో మండల కార్యదర్శి శివవర్మ, నాయకులు సలీం, ముంతాజ్‌అలీ, మహిమూద్, అశోక్, రామకృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విజ్ఞాన ప్రదర్శన



కొల్లాపూర్: పట్టణంలోని సత్యసాయి విద్యావిహార్ పాఠశాలలో శనివారం సైన్స్ ఫెయిర్ ఏర్పాటుచేశారు. విద్యార్థులు తాము రూపొందించిన పలు రకాల వస్తువులను ప్రదర్శించారు. ముఖ్యంగా డయాలసిస్, మిషన్‌భగీరథ, గుండె నమూనా వంటి ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ఎస్‌ఐ బాల వెంకటరమణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రిన్సిపాల్ భగవాన్‌గౌడ్, ఉపాధ్యాయులు సులేమాన్, జయసుధ, దీపిక ఉన్నారు.

విద్యార్థులతో పనులు!



అచ్చంపేట రూరల్: మండలంలోని లింగోటం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులు పనులు చేయిస్తున్నారు. మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు ప్రహరీ నిర్మించారు. గోడకు నీళ్లు పట్టడానికి కూలీలు చేయాల్సిన పనులను విద్యార్థులతో చేయించారు. శనివారం ప్రమాదకరంగా ప్రహరీపై నిల్చుని విద్యార్థులు పైపుతో నీళ్లు పడుతున్నారు. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వం తీరు మార్చుకోవాలి

జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్ పర్సన్ శాంతకుమారి

ఊర్కొండ: కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలపై చూపుతున్న వైఖరిని మార్చుకోవాలని జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి అన్నారు. శనివారం మండల కేంద్రంలో పెంచిన సిలిండర్, నిత్యావసర ధరలు తగ్గించాలని కోరుతూ నిరసన చేపట్టారు. ఈ మేరకు ఊర్కొండ, జడ్చర్ల కల్వకుర్తి ప్రధాన రహదారిపై ప్రజా ప్రతినిధులు, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సామాన్య, మధ్య తరగతి ప్రజలపై కేంద్ర ప్రభుత్వం ధరలను పెంచి అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. సిలిండర్, పెట్రోల్, డీజిల్, నిత్యావసర ధరలను పెంచడం సరైంది కాదన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రాధ జంగయ్య, బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్‌రెడ్డి, గిరినాయక్, మండల పార్టీ అధ్యక్షుడు వీరారెడ్డి, నాయకులు అమరేశ్‌రెడ్డి, మ్యాకల శ్రీనివాసులు, రమేష్, చంద్రకాంత్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు రుణాలివ్వాలి



మాట్లాడుతున్న అడిషనల్ డీఆర్‌డీఓ లక్ష్మీనారాయణ

తెలకపల్లి: ఈ నెల 15లోగా మిగిలిపోయిన స్వయం సహాయక మహిళా సంఘాలకు రూ.10 కోట్ల రుణాలను అందజేయాలని అడిషనల్ డీఆర్‌డీఓ లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవనంలో కమ్యూనిటీస్ బేస్ రికవరీ మెకానిజం బ్యాంక్ ఆఫ్ బరోడా తెలకపల్లి బ్రాంచ్‌కు సంబంధించిన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు లింకేజీకి సంబంధించిన మండల టార్గెట్ 573 స్వయం సహాయక సంఘాలకు రూ.34 కోట్లు అప్పులు ఇవ్వాలని, ఇప్పటి వరకు 245 స్వయం సహాయక సంఘాలకు రూ.24 కోట్లు ఇచ్చామని, ఇంకా రూ.10 కోట్లు 328 సంఘాలకు ఈ నెల 15 వరకు ఇప్పించాలని సూచించారు. తీసుకున్న రుణాలను సరైన సమయంలో తిరిగి చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో డీపీఎం అరుణాదేవి, బ్యాంక్ మేనేజర్ ఉదయ్‌కుమార్, ఏపీఎం నిరంజన్, సీసీలు రాము, నిరంజన్, వీఓఏలు ఖాజాజీ, విజయ, ఫర్హాద్‌బేగం, గిరిజ, నీలమ్మ, బాబు, రాము, రజిత, భాగ్యలక్ష్మి, రేణుక, నాగేష్, వెంకటమ్మ, శివ పాల్గొన్నారు.

ఏక కాలంలో రుణమాఫీ చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసులు

నాగర్‌కర్నూల్‌రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ప్రకటించిన రూ.లక్ష రుణమాఫీని ఏకకాలంలో అమలు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో కౌలు రైతులు చాలా మంది ఉన్నారని, ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న రైతాంగ చట్టాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5న చలో ఢిల్లీ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బాల్‌రెడ్డి, దేశ్యానాయక్, ఎండీ మాలిక్, వెంకటేష్, బాలరాజు, శివ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ నమోదు త్వరగా పూర్తి చేయాలి



చారకొండలో కూలీలతో మాట్లాడుతున్న ఏపీడీ చంద్రశేఖర్

చారకొండ: గ్రామాల్లో ఉపాధి కూలీల ఆధార్ సీడింగ్ నమోదు ప్రక్రియను సంబంధిత అధికారులు త్వరగా పూర్తి చేయాలని ఏపీడీ చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని చంద్రాయన్‌పల్లి, దొడ్లపల్లి, చారకొండ గ్రామాలలో శనివారం ఉపాధి పని ప్రదేశంలో కూలీలు చేసే పనులు పరిశీలించారు. అలాగే కూలీలకు అవగాహన కల్పించారు. అనంతరం మండల కేంద్రంలో ఉపాధిహామీ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడీ మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి కూలీల ఆధార్ నమోదును వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో వంద మందికి తగ్గకుండా కూలీలు హాజరు నమోదు కావాలని తగు చర్యలు తీసుకోవాలన్నారు. కూలీల హాజరును ఎన్‌ఎంఎంఎస్ ద్వార నమోదు చేయాలని, లేదంటే డబ్బులు రావని తెలిపారు. త్వరలో మండంలోని ఉపాధి హామీ పనులపై ఆడిట్‌కు సంబంధిత రికార్డులను సిద్ధంగా ఉంచాలన్నారు. ఎంపీడీఓ జయసుధ, ఎంపీఓ వెంకటేష్, ఏపీఓ వాస్‌దేవ్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి అధికారులు తదితరులు ఉన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న న్యాయమూర్తి కుమారస్వామి

కల్వకుర్తిరూరల్: ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని న్యాయమూర్తి కుమారస్వామి సూచించారు. శనివారం మండలంలోని పంజుగుల గ్రామపంచాయతీ ఆవరణలో న్యాయవిజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు చట్టాలపై అవగాహన పెంచుకునేందుకు మండల న్యాయసేవా సదస్సు ఆధ్వర్యంలో విస్తృతంగా సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ మేరకు సీనియర్ సిటిజన్ చట్టం, భూచట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు మల్లేష్‌యాదవ్, శివకుమార్, సర్పంచ్ పద్మ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాష్ తదితరులు పాల్గొన్నారు.

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి



లింగాలలో ఉపాధ్యాయులతో విద్యార్థులు



ఉపాధ్యాయులైన విద్యార్థులు

అమ్రాబాద్: పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత శాతం సాధించాలని డీఈఓ గోవిందరాజులు కోరారు. శనివారం పదర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలనా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ బాలకిషన్, ఉపాధ్యాయులు రవీందర్, ఆంజనేయులు, నిరంజన్ పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, నక్కలపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేష్, నిరంజనమ్మలు తెలిపారు. నక్కలపల్లి పాఠశాలలో సర్పంచ్ రాధికారెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ చంద్రయ్య, పెద్దకొత్తపల్లి పాఠశాలలో కాలియానాయక్, రంజితలక్ష్మి, సువర్ణ, నిరంజన్, ఈశ్వర్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మద్దిలేటి పాల్గొన్నారు.

వెల్దండ: మండల పరిధిలోని పెద్దాపూర్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాజశేఖర్, పోషయ్య, ఉపాధ్యాయుల బృందం తదితరులు ఉన్నారు.

లింగాల: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులే ఛాత్రోపాధ్యాయులుగా వ్యవహరించారు.

కొల్లాపూర్: పట్టణంలోని సన్‌షైన్ పాఠశాలలో శనివారం స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ ప్రహ్లాద్ వేడుకలను పర్యవేక్షించి, విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

కోడేరు: మండల కేంద్రంలోని బ్లూమింగ్ బర్డ్స్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

తాడూరు: మండలంలోని గోవిందాయిపల్లిలో ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వయం పరిపాలనా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటరాంరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల: స్థానిక బాలికల ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలనా దినోత్సవం నిర్వహించారు.

ఉప్పునుంతల: మండలంలోని తిప్పాపూర్ పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు పంపిణీ



చెక్కు అందజేస్తున్న రాజేష్‌రెడ్డి

తాడూరు: మండంలోని అల్లాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ జంగయ్య అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. గతంలో వైద్య పరంగా డబ్బు ఖర్చుకాగా సీఎం రిలీఫ్‌ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.60 వేల చెక్కును శనివారం తెలంగాణ డెంటల్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.రాజేష్‌రెడ్డి బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కాశన్న, శాంతయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణగా మార్చడమే ప్రభుత్వ ధ్యేయమని నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో మండలంలోని తోటపల్లికి చెందిన లక్ష్మయ్యకు రూ.16 వేలు, కల్వకుర్తికి చెందిన కాశన్నకు రూ.60 వేల సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో కల్వకుర్తి జెడ్పీటీసీ సభ్యుడు భరత్‌ప్రసాద్ తదితరులు ఉన్నారు.

వాటర్ ఫిల్టర్ వితరణ



పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలకు ఆ పాఠశాల 1984–85 పూర్వ విద్యార్థులు రూ.60 వేల విలువ గల వాటర్ మిషన్‌ను అందజేశారు. ఈ మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మద్దిలేటి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, పూర్వ విద్యార్థులు చంద్రమౌళి, సుధాకర్‌రెడ్డి, చంద్రశేఖర్, వెంకట్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, మల్లేష్, మైమూద్, కిష్టారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు



కల్వకుర్తిరూరల్: విద్యార్థులు మంచిగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని మార్చాల ప్రధానోపాధ్యాయుడు రాజేందర్‌ప్రసాద్ అన్నారు. శనివారం పాఠశాల ఆవరణలో 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం జిల్లా నాయకుడు ఆనంద్‌గౌడ్ సమకూర్చిన పరీక్ష ప్యాడ్లను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామోదర్‌రెడ్డి, బాలరాజు, నాయకులు శేఖర్‌యాదవ్, సురేష్, శ్రీదర్, బాలగౌడ్, వినోద్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి నారదగిరి వెంకన్న బ్రహ్మోత్సవాలు



నారదగిరి లక్ష్మీవేంకటేశ్వరస్వామి

బిజినేపల్లి: ద్వాపరయుగం తపోభూమిగా వెలుగొందుతున్న శ్రీనారదగిరి గుట్టపై స్వయంభూగా వెలసిన నారదగిరి లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు, జాతర ఉత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయని ఆలయ వంశపారంపర్య ధర్మకర్త తిరునగిరి రత్నయ్య తెలిపారు. మొదటి రోజు విశ్వక్సేరాధన, పుణ్యాహావచనం పూజలు, సోమవారం నూతన ఉత్సవ విగ్రహ ప్రతిష్ఠ, మంగళవారం ఉదయం స్వామివారి తిరు కల్యాణోత్సవం, సాయంత్రం రథోత్సవం నిర్వహిస్తారు. బుధవారం గరుడ వాహనసేవ, ఉద్దాల కార్యక్రమం, ఎద్దుల బండ్ల ఊరేగింపు, గురువారం వసంతోత్సవం, రంగుల పుష్పయాగం, శుక్రవారం కలహోత్సవం ఉంటుందని ప్రధాన అర్చకులు తిరునగిరి నర్సింహచార్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలి



అల్లాపూర్‌లో ఇంకుడు గుంతలను పరిశీలిస్తున్న ఎంపీడీఓ, ఉపాధి సిబ్బంది

తాడూరు: మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాలలో ఇంకుడు గుంతల నిర్మాణాన్ని చేపట్టి మంజూరైన వాటిని పూర్తిచేయాలని ఎంపీడీఓ గంగామోహన్ కోరారు. మండలంలోని అల్లాపూర్, గుట్టలపల్లి, పొల్మూరు గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులకు ఇంకుడు గుంతల నిర్మాణంపై అవగాహన కల్పించారు. అల్లాపూర్‌లో సర్పంచ్ నిరంజన్, ఉపాధి హామీ సిబ్బంది కిషన్ నాయక్, జంగయ్యల చొరవతో దాదాపు వరకు పూర్తయ్యాయని, వాటికి తక్షణమే బిల్లులు చెల్లిస్తామని తెలిపారు.

అగ్ని బాధితులకు నిత్యావసర సరుకులు



బాధితులకు సామగ్రి అందజేస్తున్న రెడ్‌క్రాస్ సంస్థ సభ్యులు

మన్ననూర్: నల్లమల అటవీ లోతట్టు ప్రాంతం రాంపూర్ చెంచు పెంటలో వరుస అగ్ని ప్రమాదాలతో ఆందోళన చెందుతున్న బాధితులను ఆదుకోవడంలో భాగంగా జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం నిత్యావసర సరుకులు పంపిణీ చేసినట్లు సొసైటీ జిల్లా కార్యదర్శి రమేష్‌రెడ్డి తెలిపారు. ఒక్కో బాధిత కుటుంబానికి 25 కేజీల బియ్యం, ఒక మంచినూనె పాకెట్, పప్పు, ఉల్లిగడ్డలు, కూరగాయలతో పాటు తాత్కాలిక నివాసం (షెడ్) కోసం టార్పాలిన్ అందజేశారు. ఐదు రోజుల క్రితం అగ్ని ప్రమాదంలో గుడిసె కాలిపోయిన పెద్ద గురువయ్యకు సైతం అందజేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్, డీఎండీహెచ్ఓ సుధాకర్‌లాల్ సమక్షంలో వైద్య సిబ్బందితో కలిసి పెంటను సందర్శించి అగ్ని ప్రమాదంపై బాధితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెంటలోని చెంచులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ శ్రీధర్, సభ్యులు అశోక్‌ప్రసాద్, లోక్యానాయక్, వెంకట్‌రెడ్డి, రాజేష్, సరోజ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత



చెక్కులు అందజేస్తున్న తహసీల్దార్ నాగమణి

చారకొండ: మండలంలోని జూపల్లికి చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను శనివారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగమణి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి పేదలకు వరమని అన్నారు. ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జూపల్లి సర్పంచ్ మల్లీశ్వరి, నాయకులు బాల్‌రాజు ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ వెంకట్‌రెడ్డి

తెలకపల్లి: మండల పరిధిలోని గౌరెడ్డిపల్లిలో శనివారం ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి మంజూరు చేసిన రూ.20 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించినట్లు సర్పంచ్ వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో గ్రామాభివృద్ధికి పాటుపడుతున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు కృష్ణయ్య, నాయకులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయసలహా కేంద్రం ఆకస్మిక తనిఖీ

పెంట్లవెల్లి: మండల పరిధిలోని మల్లేశ్వరంలో న్యాయసలహా కేంద్రాన్ని శనివారం న్యాయమూర్తులు ఆర్‌కె. వెంకటరమణ, సుహాస్, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి జోస్న గుంటి, ఆర్‌వీఎస్ మిథున్‌తేజ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు న్యాయవ్యవస్థపై పలు సూచనలు ఇచ్చారు. చిన్న సమస్యలను న్యాయ సలహా కేంద్రంలో పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న న్యాయమూర్తులు

సీపీఎస్ రద్దుకోసం పోరాడతాం



గంట్రావ్‌పల్లి పాఠశాలలో ప్రచారం నిర్వహిస్తున్న రమణారావు

కొల్లాపూర్: సీపీఎస్ రద్దుచేసే వరకు పోరాడుతామని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి అన్నారు. శనివారం ఆయన పట్టణంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీఎస్ యూటీఎఫ్ బలపర్చిన పాపన్నగారి మాణిక్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. సీపీఎస్ రద్దుకోసం పోరాటాలు ముమ్మరం చేస్తామన్నారు. కార్యక్రమాల్లో శ్రీధర్‌శర్మ, చిన్నయ్య, నారాయణయాదవ్, చంద్రశేఖర్, మహేష్‌బాబు, శంకర్, శివుడు, రబ్బానీ, రాజేష్, ఖుర్బాన్‌అలీ తదితరులున్నారు.

పెద్దకొత్తపల్లి: ఏప్రిల్ చివరి నాటికి ఉపాధ్యాయ పదోన్నతులు బదిలీలు పూర్తవుతాయని పీఆర్‌టీయూ నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జ్ రమణారావు అన్నారు. ప్రచారంలో భాగంగా పెద్దకొత్తపల్లి, గంట్రావ్‌పల్లి, కల్వకోల్, కేజీబీవీ పాఠశాలలో ప్రచారం నిర్వహించారు. మొదటి ప్రాధాన్యత ఓటును గుర్రం చెన్నకేశవరెడ్డికి వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు రాంచందర్‌రావు, మండల అధ్యక్షుడు రాఘవేందర్, ప్రధానకార్యదర్శి కృపేందర్‌రావు, నరేష్‌గౌడ్, ఉస్తాక్‌అహ్మద్ పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో రుచికరమైన వంటలు



అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

బిజినేపల్లి: చిరుధాన్యాలైన రాగులు, సజ్జలు, అరికెలు, సామలు, కొర్రలతో లడ్డు, పాయసం, హల్వా వంటి రుచికరమైన వంటలు తయారుచేసుకోవచ్చని సామాజిక విజ్ఞాన కళాశాల విద్యార్థులు అవగాహన కల్పించారు. శనివారం తిమ్మాజిపేట మండలంలోని ఆవంచకు చెందిన ఆరోగ్య కేంద్రం వద్ద చిరుధాన్యాల ఉత్పత్తి, ఆహారం, ఆరోగ్య ప్రయోజనాలు, ఆర్థిక వృద్ధిపై రైతులకు, మహిళలు వివరించారు. చిరుధాన్యాలతో సంప్రదాయ పద్ధతిలో కాకుండా అధునాతన పద్ధతిలో వంటకాల తయారీ గురించి తెలిపారు. వ్యవసాయంలో వివిధ రకాల యాప్‌లు, వినియోగం, డైట్ కౌన్సెలింగ్, ఫ్యామిలీ కౌన్సెలింగ్, సమాచార కేంద్రం ప్రారంభించారు. కార్యక్రమంలో హార్టికల్చర్ శాస్త్రవేత్త ఆదిశంకర్, సర్పంచ్ అజయ్‌కుమార్, ఏఈఓ సాయిరాం, విద్యార్థులు సౌజన్య, అనురాధ, పావని, రమ్య, నిహారిక, రిజ్వాన, లావణ్య, సాత్విక, స్నేహ పాల్గొన్నారు.